## ఫోన్లో ఓటిపిలు చెప్పొద్దు

**జివిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి కెసిహెచ్.అప్పారావు**

**భీమవరం :** 'ప్రభుత్వ పథకాలు మంజూరయ్యాయి. మీ ఫోన్‌కు ఓటిపి వచ్చింది.. చూసి చెప్పండి అని ఎవరైనా ఫోన్ చేస్తే చెప్పొద్దని, ఇటువంటివి నమొద్దని, అప్రమత్తంగా ఉండాలని గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి కెసిహెచ్. అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మఒడి తదితర పథకాలు మంజూరయ్యాయని ఓటిపి వచ్చిందని చెప్పాలంటూ అపరిచితులు ఫోన్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఏ పథకానికైనా ఓటిపి అవసరమైతే సచివాలయ సిబ్బంది స్వయంగా లబ్దిదారుల వద్దకే వచ్చి తెలుసుకుంటారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు, సైబర్ నేరగాళ్లు ఓటిపి తెలుసుకుని సంబంధిత వ్యక్తులు ఖాతా నుండి డబ్బులు కాజేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఓటిపిలను ఎట్టి పరిస్థితుల్లో చెప్పొద్దని కోరారు.

# 'ఉపాధి'ని కాపాడుకుందాం..!

- నేడు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు
- పనిదినాలు, వేతన పెంపే ప్రధానాంశాలు
- పట్టణప్రాంతాల్లో ఉపాధి పనులపైనా డిమాండ్
- మోడీ హయాంలో ఉపాధిహామీ చట్టం నిర్వీర్యం
- ఇప్పటికే అలవెన్సులు, సదుపాయాల రద్దు

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

మోడీ సర్కార్ అధికారంలోకొచ్చాక పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ముందుకు సాగుతోంది. ఇప్పటికే కూలీలకు ఇచ్చే అలవెన్స్‌లు, సదుపాయాలను రద్దు చేయడంతోపాటు వార్షిక బడ్జెట్‌లో భారీగా నిధులు కోత పెడుతూ ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడంతోపాటు పనిదినాలు, వేతనాలు పెంచాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి పనులు చూపాలనే డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఉపాధి చట్టాన్ని కాపాడుకుందాం అంటూ బుధవారం ఏలూరులోని కాశీవిశ్వేశ్వర కల్యాణ మండపంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు జరగనుంది. కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడనున్నారు. 2005లో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఉపాధిహామీ చట్టం వచ్చింది. ఇది పేదలైన వ్యవసాయ కార్మికులకు ఎంతగానో అండగా నిలిచింది. వలసలు తగ్గుముఖం పట్టాయి. దీంతో భూస్వాములకు కళ్లుకుట్టాయి. ఫలితంగా ఈ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై భూస్వాములు ఒత్తిడి తేవడం ప్రారంభించారు. దీనికి తలొగ్గిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి పూనుకుంది. ప్రతియేటా బడ్జెట్‌లో నిధులకు కోత పెడుతూ ఉపాధి చట్టాన్ని దెబ్బతీసేందుకు పూనుకుంది. 2022-23లో రూ.లక్ష కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే 2023-24లో బడ్జెట్‌ను రూ.70 వేల కోట్లకు కుదించింది. ఒక్క ఏడాదిలో రూ.30 వేల కోట్లకు కోత పెట్టింది. పని చేసేచోట టెంట్లు, నీళ్లు, మెడికల్ కిట్లు వంటి వాటిని ఇవ్వడం లేదు. పార, గునపం వంటి వాటికి సొమ్ములివ్వకుండా ఎగనామం పెట్టింది. దీంతో ఉపాధికూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పరిస్థితి గమనిస్తే ఉపాధిహామీ చట్టం ఏవిధంగా నిర్వీర్యమవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 8.38 లక్షల మందికి ప్రభుత్వమే జాబ్‌కార్డులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్ట నిబంధనల ప్రకారం ఏడాదికి వందరోజులు పనిదినాలు కల్పించాల్సి ఉంది. రోజువారీ వేతనం రూ.275గా ప్రభుత్వం నిర్ణయించింది. రెండు జిల్లాల్లోనూ ఆక్వా సాగు పెరిగిపోవడంతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరకడం లేదు. దీంతో ఉపాధి పనుల కోసం కూలీలు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. సరాసరిన కూలీలకు ఏడాదికి 60 రోజులు పని కల్పించడమే గగనంగా మారింది. రోజుకు రూ.225లోపే కూలి పడుతోంది. ఇది చాలదన్నట్లు రెండుపూటలా పని విధానం తీసుకొచ్చి ఉపాధి కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గడిచిన వేసవిలో ఎండవేడిమి తట్టుకోలేక ఉపాధి కూలీలు వడదెబ్బకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్కసారిగా చట్టాన్ని రద్దు చేస్తే జనం నుంచి వ్యతిరేక వస్తుందనే భయంతో చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీసర్కార్ బరి తెగించింది. పనుల్లేక అల్లాడుతున్న వ్యవసాయ కార్మికులకు పని కల్పించేందుకు మరింత కృషి చేయాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సైతం తలాడించడంతో ఉపాధికూలీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పనిదినాలు ఏడాదికి 200కు పెంచడంతోపాటు రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని ఉపాధికార్మికులు కోరుతున్నారు. కరోనా తర్వాత పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి లేకుండాపోవడంతో కూలీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి పనులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు. ఉపాధి పనుల్లో యంత్రాలు, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేసి, వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే ఉపాధి హామీ చట్టం పేదలకు అండగా నిలబడుతుంది. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్ తీరును నిరసిస్తూ అందరినీ ఏకం చేసేందుకు సిపిఎం ముందడుగు వేసింది. అందుకోసం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తూ అందరినీ సంఘటిత పరిచేందుకు పూనుకుంది.

### ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టపరచాలి

**ఎ.రవి, సిపిఎం జిల్లాకార్యదర్శి**

'కరోనా తర్వాత ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి తరుణంలో ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టపర్చకుండా నిర్వీర్యం చేసేందుకు కేంద్రం పూనుకుంది. నిధుల్లో కోత పెట్టడంతో ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటికే నిధులు అయిపోయాయి. ఇంకా ఈ ఏడాది పూర్తవ్వడానికి ఆరు నెలల వరకూ సమయం ఉంది. కూలీలకు పనులు లేకపోతే ఎలా బతకాలో ప్రభుత్వమే చెప్పాలి. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టపరిచి ఏడాదికి 200 పని దినాలు, రూ.600 వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. పట్టణాల్లోనూ ఉపాధి పనులు కల్పించాలి. కేరళలో ఈ విధానం అమలవుతోంది.

## విద్యుత్ భారాలను ఉపసంహరించాల్సిందే

**వామపక్షాల ప్రజాబ్యాలెట్‌లో ప్రజా తీర్పు స్పష్టం**

ఆచంటలో..

**ప్రజాశక్తి - ఆచంట**

విద్యుత్ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలను ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. పెంచిన కరెంట్ ఛార్జీలను ఉపసంహరించాలని, ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీలు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక కచేరి సెంటర్లో మంగళవారం ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్‌తోపాటు నిత్యావసరాల ధరలు పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజానీకం నెత్తిన విద్యుత్ సంస్కరణల అమలు పేరుతో గోరుచుట్టుపై రోకలి పోటులా కరెంటు ఛార్జీలు పెంచడం దారుణమన్నారు. తక్షణం ప్రజలపై విద్యుత్ భారాలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి శీలా జోషి, సిపిఎం నాయకులు వద్దిపర్తి అంజిబాబు, కుసుమే జయరాజు, గుత్తుల రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, వద్దిపర్తి శ్రీనివాసరావు, తలుపూరి బుల్లబ్బాయి, చొప్పల మోహన్, బొక్కా సూర్యనారాయణ, బొబ్బ సత్యనారాయణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో..

**పెంటపాడు:** ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వివిధ రూపాల్లో మోపడం అన్యాయమని, ఆ భారాలను వెంటనే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల బాబూరావు, సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన స్థానిక గేటు సెంటర్లో విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ ప్రజాబ్యాలెట్‌లో నూరుశాతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయని తెలిపారు. విద్యుత్ భారాలు ఉపసంహరించుకోకపోతే 2024లో జరిగే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, ఇరుపార్టీల నాయకులు బండారి శ్రీనివాసరావు, దత్తు రాము, బర్ల బాలాజీ, పెనగంటి దుర్గ, కొణతాల నాగరాజు, దిద్దే నాగేశ్వరరావు, కొవ్వూరు భాస్కర్‌రెడ్డి, కర్రి నాగిరెడ్డి, వెంకటేశులు, శివారెడ్డి పాల్గొన్నారు.

**నరసాపురం టౌన్ :** విద్యుత్ బిల్లులపై వేస్తున్న ట్రూ అప్, సర్దుబాటు వంటి అదనపు ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నినాదాలు చేస్తూ మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. రానున్న రోజుల్లో స్మార్ట్ మీటర్లు పెట్టి కరెంటు ఛార్జీలు మరింత పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కానేటి బాలరాజు, జల్లి రామ్మోహనరావు, పొన్నాడ రాము, యడ్ల చిట్టిబాబు, పొగాకు నారాయణరావు, బూడిద జోగేశ్వరరావు, గుత్తుల శ్రీరామచంద్రుడు, నోముల కొండ పాల్గొన్నారు.

## జిపిఎస్, సిపిఎస్ వద్దు.. ఒపిఎస్‌నే పునరుద్ధరించండి

**యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి**

**19 నుంచి నిరవధిక దీక్షలు ప్రారంభం**

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

**ప్రజాశక్తి - భీమవరం**

జిపిఎస్, సిపిఎస్ వద్దని.. ఒపిఎస్‌ను పునరుద్ధరించండి అంటూ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నిరవధిక నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీనిలో భాగంగా ఈ నెల 18న రాష్ట్ర కేంద్రంలో నిరవధిక దీక్షలు ప్రారంభించిన అనంతరం 19న జిల్లా కేంద్రాల్లో, 20న డివిజన్, పాత తాలూకా కేంద్రాల్లో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న చేపట్టబోయే నిరవధిక దీక్షలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడారు. ఎటువంటి హామీలూ ఇవ్వకుండానే రాజస్థాన్, ఛత్తీసఘడ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం ప్రభుత్వాలు ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తున్నాయన్నారు. నాటి ప్రతిపక్ష నేత హోదాలో తాము అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేసి వారం రోజుల్లో ఒపిఎస్‌ను పునరుద్దరిస్తామని చెప్పిన జగన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు దగా చేశారన్నారు. జిపిఎస్ అనే మరో భూతాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. ఇది సిపిఎస్‌కు ప్రతిరూపమే తప్ప ఒపిఎస్‌కు ఏమాత్రం సరితూగదని స్పష్టం చేశారు. పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని గుర్తు చేశారు. 1982లో సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును ఈ పాలక పక్షాలు విస్మరించడం వారి పతనానికి నాంది అని విమరి ్శంచారు. ప్రభుత్వం స్పందించి జిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరి ంచాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిఎస్. విజయరామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా గౌరవాధ్యక్షులు మార్కండేయులు, జిల్లా సహాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కోశాధికారి పట్టాభి రామయ్య, జిల్లా కార్యదర్శులు రత్నరాజు, లక్ష్మీనారాయణ, సాయిరామ్, రామకృష్ణప్రసాద్, క్రాంతికు మార్, రామకృష్ణంరాజు, ఏసుబాబు, రామానుజరావు, పద్మావతి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు కూల్చడం దారుణం : సిపిఎం

**ప్రజాశక్తి - తణుకు రూరల్**

పైడిపర్రు శివాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 40 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నవారి ఇళ్లను పోలీసుల సహకారంతో మున్సిపల్ అధికారులు కూల్చివేయడం అన్యాయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు అడ్డగర్ల అజయకుమారి, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. ఇళ్లు కూల్చేసిన ప్రాంతాన్ని వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామని జగన్ వాగ్దానం చేస్తుంటే నివాసం ఉంటున్న వారి ఇళ్లను కూల్చివేయడం అన్యాయమన్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌తో సిపిఎం నాయకులు మాట్లాడితే తొలగించిన వారి వేరే చోట ఇళ్లు నిర్మాణం పూర్తి చేసిన తర్వాతే ఇళ్లను తొలగిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయకుండా కూల్చివేయడం దారుణమన్నారు. రాజకీయ అండదండలతో అధికారులు చేసిన దుర్మార్గమైన చర్య అన్నారు. బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోలీస్ శాఖకు అందరూ సహకరించాలి

**ఎఎస్‌పి సుబ్బరాజు**

**ప్రజాశక్తి - భీమవరం రూరల్**

శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ శాఖకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పోలీస్ శాఖకు, పలువురు క్రీడాకారులకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ చేతులమీదుగా మంగళవారం హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి సుబ్బరాజు మాట్లాడుతూ భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల అన్ని వర్గాలను అన్నివేళలా ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడలు, సాంస్కృతిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు బయటవారిని కూడా ప్రోత్సహిస్తూ మంచి కషి చేస్తుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలోనూ ముందుండి నడిపించేందుకు ప్రోత్సాహం అందించటం వల్లే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు, భీమవరం డిఎస్‌పి బి.శ్రీధర్, భీమవరం టూ టౌన్ సిఐ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

**భీమవరం రూరల్ :** కోర్టుల్లో ఫైల్ చేసే అన్ని రకాల పిటిషన్లపై రూ.20 న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన స్టాంపును అంటించే విధంగా ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ చట్టంలో సవరణలు చేస్తూ తీసుకొచ్చిన ఇఒను, ఎపి బార్ కౌన్సిల్ తీర్మానాలను వ్యతిరేకిస్తూ నిరసనగా భీమవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కొన్ని రోజులుగా కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. నిరాహార దీక్షలో మహిళా న్యాయవాదులు సత్య విజ్ఞాన దేవి, తమ్మన వెంకటలక్ష్మి, శిరీష, స్వాతి, ప్రసన్న, డి.నాగ మాధవి, కృష్ణచైతన్య, గీతాంజలి, ఉమాదేవి, మాధవిలత, సుధాకిరణ్, కట్టా మాలతిలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదిత్య విద్యార్థిని

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం**

ఇటీవల దేవరపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో జరిగిన అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో స్థానిక ఆదిత్య పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థిని సొంగా దేస్ని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ కె.వాసుదేవ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, జిల్లా డైరెక్టర్ ఎన్‌వి.రాఘవరెడ్డి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరెడ్డి, స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఎస్.అరుణ అభినందించారు.

విద్యార్థిని సొంగా దేస్నిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ వాసుదేవ

## అధికారులు లక్ష్యసాధనకు కృషి చేయాలి : కలెక్టర్

**కలెక్టర్ ప్రశాంతి**

వీడియో కాన్ఫిరెన్స్‌లో కలెక్టర్ ప్రశాంతి

**ప్రజాశక్తి - భీమవరం**

అధికారులు లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి స్వామిత్వ, నాడు - నేడు పనులు, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, గృహ నిర్మాణం, ప్రయారిటీ బిల్డింగ్స్ నాలుగు అంశాలపై డివిజన్, మండలాల వారీగా ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యసాధనలో వెనుకబడిన మండల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటికే పూర్తయిన గృహాల్లో మౌలిక వసతులను పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. విద్యుద్దీకరణ, డ్రెయినేజీలు, అంతర్గత రోడ్లు, తాగునీటి పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. హౌసింగ్ ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డిజిటల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడి గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రోత్సహించాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్స్ పనితీరును మార్చుకోవాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. నేటి వరకు గృహ నిర్మాణాల పనుల ప్రగతిని ఫొటోగ్రాఫ్‌తో సహా సమర్పించాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆమె ఆదేశించారు. లబ్ధిదారుల మనోభావాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. మనబడి నాడు - నేడు పనులపై సమీక్షిస్తూ ఇప్పటి వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తయిన వాటికి జమ ఖర్చుల వివరాలను సమర్పించాలన్నారు. పాఠశాలలో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ భవనాల ప్రగతిని మండలాల వారీగా అడిగి తెలుసుకుని, పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాలు జరిపి వాడుకలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, గృహ నిర్మాణ శాఖ పీడీ డాక్టర్ ఆర్‌సి ఆనందకుమార్, జిల్లా పంచాయతీ శాఖాధికారి జివికె.మల్లికార్జునరావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగు శాఖాధికారి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ డిఇ బి.పిచ్చియ్య పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు నాగవీరయ్య

నాగవీరయ్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సూర్యనారాయణ

**ప్రజాశక్తి - భీమవరం రూరల్**

ఈ నెల 16వ తేదీన కొండపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో కృష్ణా జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు నిర్వహించిన అండర్-19 సెలక్షన్స్‌లో విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థి వి.నాగవీరయ్య ఎంపికయ్యాడు. ఈ నెల 22 నుంచి 24 వరకు చిత్తూరు జిల్లా నగరిలో జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో నాగవీరయ్య పాల్గొంటునట్లు కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా నాగవీరయ్యను కళాశాల ప్రిన్సిపల్, డైరక్టర్ డాక్టర్ దశక సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, మెకానికల్ హెచ్‌ఒడి మంగం వేణు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు

**జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి**

**ప్రజాశక్తి - భీమవరం**

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సివిల్ సప్లయిస్ అధికారులు, జిల్లా రైస్‌మిల్లర్లతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సమిష్టిగా పనిచేసి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు మంచి సేవలందించాలన్నారు. జిల్లాలో 314 రైతుభరోసా కేంద్రాల ద్వారా నాలుగు లక్షల 65 వేల 393 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా రైస్‌మిల్లర్స్ అంతా ధాన్యం కొనుగోలుకు సరిపడా మిల్లులవారీ బ్యాంకు గ్యారంటీలు, గోనె సంచులు మూడు రోజుల్లో సిద్ధం చేసుకోవాలన్నారు. గత రబీ పంట కాలానికి సంబంధించి బియ్యం సేకరణ 66 వేల మెట్రిక్ టన్నులు మిల్లర్ల నుండి తీసుకోవాల్సి ఉందని, వాటిని వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం మద్దతు ధర గ్రేడు-ఎ రకం క్వింటాల్‌కు రూ.2,203, సాధారణ రకం రూ.2,183గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి రైతుకూ కనీస మద్దతు ధర అందేలా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. ఎక్కడా గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతుభరోసా కేంద్రంలో తగినన్ని గోనె సంచుల నిల్వలు ఉండాలని అన్నారు. మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించి, విస్తృత ప్రచారం చే యాలన్నారు. జి ల్లాలో 314 రైతుభరోసా కేం ద్రాల్లో సిబ్బందికి, టెక్నికల్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేసి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి రామ్‌సుందర్‌రెడ్డి

ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులు పాత్ర ప్రముఖమని, వారి సేవలు సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం సేకరణకు వినియోగించే రవాణా వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డిఎస్‌ఒ ఎన్.సరోజ, ఎఎస్‌ఒ ఎం.రవిశంకర్, రైస్‌మిల్లర్స్ జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తాలూకా అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## సాగు నీరందక వరిపొలాలకు బీటలు

**శివారు ప్రాంత పొలాలకు తీవ్ర నష్టం**

**సాగునీరందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం**

బలరాం

**ప్రజాశక్తి - భీమవరం**

అనేక కష్ట నష్టాలను ఓర్చుకుని రైతులు వ్యవసాయ సాగు చేస్తుంటే ప్రభుత్వం అండగా నిలవాల్సిందిపోయి అగాధంలోకి నెట్టడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విమర్శించారు. జిల్లాలో సాగునీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, అధికారయంత్రాంగం పట్టీపట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం వరిచేలు కీలక దశలో ఉన్నాయన్నారు. ఈ సమయంలో సాగునీటి అవసరం ఎంతో ఉందన్నారు. అయితే ప్రభుత్వం వ్యవసాయం, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. పాలకోడేరు, ఉండి, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, పెనుమంట్ర, ఆ చంట, పోడూరు, పెనుగొండ, య లమంచిలి మం డలాల్లో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా కాలువ శివారు గ్రామాల్లోని వరి చేలకు నీరందే పరిస్థితి లేదని, దీంతో వరిచేలు బీటలు వారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వరి పంట ఈనిక, పొట్ట, పాలుపోసుకునే దశల్లో ఉందని, ఈ సమయంలో సాగునీరు సక్రమంగా అందకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే సాగులో లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, నీటిపారుదల, వ్యవసాయ శాఖలు సమన్వయం చేసుకుని సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా నిరసన

**ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం**

పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత దాన వర ప్రసాద్ అన్నారు. మండలంలోని జగన్నాథపురంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. 75 సంవత్సరాలుగా పాలస్తీనా ప్రజలను స్వదేశంలోనే కాందిశీకులుగా మార్చి నిరాశ్రయులను చేసిన అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించారు. కార్యక్రమంలో ఎం.సత్తిబాబు, టి.దుర్గారావు, యర్రంశెట్టి సత్యనారాయణ, గోపి దుర్గారావు, తోట సత్యనారాయణ, మంచాల శ్రీను, దువ్వ దానయ్య, తీపత్తి సత్యనారాయణ, కావటం సత్తయ్య, గాడ శేఖర్, తోట శ్రీను పాల్గొన్నారు.

## రైతులకు భూ యాజమాన్య హక్కులు : జెసి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి 20 ఏళ్ల పైబడి అసైన్డ్ ల్యాండ్స్ కలిగిన రైతులకు యాజమాన్య హక్కు కల్పించే ప్రక్రియను సంబంధిత రెవెన్యూ సిబ్బందితో సమీక్షించి ఆమోదించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 సంవత్సరాల పైబడి అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులను గుర్తించి వారికి యాజమాన్య హక్కులను కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా జిల్లాలో 79 గ్రామాల్లోని అసైన్డ్ భూములను గుర్తించామని, 73 గ్రామాలకు సంబంధించిన అసైన్డ్ భూముల రికార్డులను పరిశీలించి ఇప్పటికే ఆమోదించామని తెలిపారు. మిగిలిన నరసాపురం, యలమంచిలి, ఆచంట, పెంటపాడు మండలాల ఆరు గ్రామాలకు సంబంధించిన రికార్డులను మంగళవారం పరిశీలించామని, రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియ పూర్తి చేస్తామని జెసి తెలిపారు.

## అమరవీరులను, జవాన్లను స్మరించుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటలో అమర జవాన్ల కోసం ర్యాలీ

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను, జవాన్లను స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ అన్నారు. అమర జవాన్ల, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గౌరవించుకోవడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి మంగళవారం స్థానిక రామేశ్వర స్వామి కళ్యాణ మండప ఆవరణలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నరసింహప్రసాద్ మాట్లాడుతూ నామట్టి.. నాదేశం పేరుతో అమరవీరుల జ్ఞాపకార్థం నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ, ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుగుణ సంధ్య, ఆచంట గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆనంద్‌బాబు, పోలీస్ సిబ్బంది, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ నీలిమ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా వైఎస్ఆర్ బీమా

ప్రజాశక్తి - మొగల్తూరు

పేదలకు అండగా వైఎస్ఆర్ బీమా ఉందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటిపాలెనికి చెందిన కటికిరెడ్డి వెంకట సత్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. వైఎస్ఆర్ బీమా ద్వారా మంజూరైన రూ.లక్ష ఎల్ఐసి పత్రాలను మృతుని కుటుంబ సభ్యులకు మంగళవారం ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఉప సర్పంచి బోణం నరసింహమూర్తి, కుక్కల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు

ప్రజాశక్తి - కాళ్ల

ఆంజనేయులును అభినందిస్తున్న ఎంఎల్ఎ మంతెన

టిడిపి కాళ్ల మండల ప్రధాన కార్యదర్శిగా కోమటిగుంట గ్రామానికి చెందిన మంతెన నాగఆంజనేయులును ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు నియమించారు. ఆంజనేయులు ఇప్పటివరకు తెలుగు యువత మండల అధ్యక్షులుగా పని చేశారు. ఆయన ఎన్నిక పట్ల కోమటిగుంట మాజీ సర్పంచి ఉద్దరాజు చిలి వెంకటరామరాజు, పులమంతల యేసురాజు, గుర్రం సత్యనారాయణ, యలమంచిలి గణపతి, కాపుశెట్టి సత్యనారాయణ, వంద ... పంచాయతీ యూత్ సభ్యులు, పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాగ ఆంజనేయులు మాట్లాడుతూ ఎంఎల్ఎ రామరాజుకు, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

## 'శ్రీవల్లిని ఆలయ ధర్మకర్త పదవి నుంచి తొలగించాలి'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పంచారామ క్షేత్రమైన భీమవరంలోని సోమేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్తగా నియమితులైన నాదు శ్రీవల్లి స్థానిక కెజిఆర్‌ఎల్ కళాశాలలో లెక్చరర్‌గా కొనసాగుతూ నెలకు రూ.60 వేల జీతంగా పొందుతున్నారని భీమవరానికి చెందిన న్యాయవాది బంటుమిల్లి కృష్ణ అన్నారు. అంబేద్కర్ భవన్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మకర్తగా నియామక ప్రక్రియ జరిగిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వానికి నాదు శ్రీవల్లి సమర్పించిన అఫడవిట్‌లో ఎక్కడ ఉద్యోగం చేయడం లేదని, గృహిణిగానే కొనసాగుతున్నానని పేర్కొందన్నారు. ఆ అఫడవిట్ తప్పు అని న్యాయవాది బంటుమిల్లి కృష్ణ చెప్పారు. ఈ విషయంపై స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. తక్షణమే ఆమెను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లాభదాయకమైన ఉద్యోగం చేస్తూ ధర్మకర్తలి మండలి సభ్యులుగా ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. రాజకీయ అండదండలతో ఈ పదవిని పొందారన్నారు. ఇటువంటి నియామకం పంచారామ క్షేత్రంలో జరగటం దురదృష్టకరమన్నారు. ఆమెను ఆ పదవి నుంచి తొలగించకపోతే న్యాయపోరాటం చేస్తానని చెప్పారు.

## పేదల ఇళ్లు కూల్చడం దారుణం : ఆరిమిల్లి

**తణుకు** :పేదల ఇళ్లను అక్రమంగా కూల్చేసి వారిని రోడ్డుపై పడేసిన మంత్రి కారుమూరి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇల్లు కూల్చివేసిన ప్రాంతాన్ని ఆయన మంగళవారం పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 34 వార్డులో 35 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ఏడు కుటుంబాల ఇళ్లను అన్యాయంగా కూల్చేశారన్నారు. మున్సిపల్ అధికారులు వచ్చి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చడం దారుణమన్నారు. బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, మోపిదేవి శివ, పితాని గణేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - ఉండి

ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ అన్నారు. ఉండి శాఖ గ్రంథాలయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో దసరా శిక్షణ తరగతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**పెనుమంట్ర** :విద్యార్థులకు చదువుతోపాటు వినోదం కూడా అవసరమని మార్టేరు గ్రంథాలయాధికారి పిటి శివకుమార్ అన్నారు. శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల సందర్భంగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో మూడో రోజు మంగళవారం వేమన సుమతీ పద్యాలు, కథలు చదవటం, డ్రాయింగ్ వేయడం నిర్వహించారు.

**నరసాపురం టౌన్** : నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు జరుగుతున్న శిక్షణ తరగతుల్లో డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు, వైఎన్ కాలేజీ హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం పుస్తకాలు అందించారు.

## నేరాలు - ఘోరాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక సిఎం హైస్కూల్ వద్ద సోమవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక సిఎం హైస్కూల్ ఎదురుగా జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న ఉప్పటి రాజకుమార్ (36) అనే వ్యక్తిని ట్రక్ ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన అతడిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

## పేదలను ఖాళీ చేయాలనడం సరికాదు : సిపిఎం

ప్రజాశక్తి - ఉండి

పాములపర్రు పెద్దకాపవరం రహదారి విస్తరణలో భాగంగా రోడ్డును ఆనుకుని ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూముల్లో 50 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న వారికి అధికారులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరించడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ప్రత్యామ్నాయ భూమి ఏర్పాటు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకమై బాధితులకు అండగా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నిరుపేదలై ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారికి రూపొందించిన ఒటిఎస్ పథకాన్ని పాములపర్రు బాధితులకు వర్తింపజేయాలని కోరారు. బాధితులకు తగు న్యాయం జరిగే వరకూ సిపిఎం వారికి అండగా నిలబడి ఉద్యమిస్తుందని, ప్రతిపక్ష పార్టీలు తమకు సహకరించాలన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : పివిఎల్

ప్రజాశక్తి - ఉండి

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని మహదేవపట్నం రెండో సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**వీరవాసరం** :ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, గత నాలుగేళ్ల పాలనలో 98 శాతానికి పైగా హామీలను అమలు చేశామని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మడుగు పోలవరం గ్రామంలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటిం టికి తిరిగి గత నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ లబ్ధిని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సంక్షేమం, వాడవాడలా అభివృద్ధి పేరుతో సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు. భీమవరం నియోజకవర్గంలో సుమారు 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇచ్చారన్నారు. అర్హులందరికీ ఎప్పటికప్పుడు కొత్త పెన్షన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసిన సిఎం జగన్ వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, పార్టీ మండల కన్వీనర్ కడల ధర్మారావు, సర్పంచి బోణం నాగపరమేశ్వరరావు, జొన్నాల రాధాకృష్ణ, మల్లుల పాటియ్య, బండి బాలాజీ, గొల్లగాని సత్యనారాయణ, అశోక్‌బాబు పాల్గొన్నారు.

## పేదల పక్షానే సిఎం జగన్ : ఎఎంసి ఛైర్మన్ లావణ్య

ఆచంటలో మాట్లాడుతున్న ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య

ప్రజాశక్తి - ఆచంట

పేద ప్రజలకు మంచి చేయడానికి కృషి చేస్తున్న జగన్‌కు అందరూ అండగా నిలవాలని ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. స్థానిక రామేశ్వరస్వామి కళ్యాణ మండపంలో వైసిపి మండల అధ్యక్షులు జక్కంశెట్టి చంటి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాటాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, ఆచంట, పెదమల్లం సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, దిరిశాల విజయలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ఎల్లమెల్లి బేబి, గ్రామ కమిటీ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ వేళ్ల వెంకట బాలాజీ, టౌన్ కార్యదర్శి ముత్యాల నాగేశ్వరరావు, గొల్లపల్లి బాబూరావు, దేవస్థానం ఛైర్మన్ నెక్కంటి రామలింగేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

**పెనుమంట్ర** : మండలంలోని బ్రాహ్మణచెరువు సాయినాథ కళ్యాణ మండపంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంపై ఎంపిపి, జెడ్‌పిటిసి సభ్యులు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గృహ సారథులు, మండలంలోని వివిధ దేవస్థానాల కమిటీ మెంబర్లు, సొసైటీ అధ్యక్షులు, కమిటీ మెంబర్లు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులకు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

## 'ఆరోగ్య సురక్ష'కు ప్రజల ఆదరణ

వీరవాసరం : వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న బాబు


పెనుమంట్ర : వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న షర్మిలారెడ్డి

ప్రజాశక్తి - వీరవాసరం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల మన్ననలు పొందుతుందని భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు అన్నారు. బలుసులగొయ్యిపాలెంలో జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటిపల్లి బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇళ్ల పూర్ణబాల భారతి, వైసిపి మండల కన్వీనర్ కడలి ధర్మారావు, ఇళ్ల శ్రీనివాస్, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెనుమంట్ర** : మండలంలోని మాముడూరులో సర్పంచి గూడూరి దేవేంద్రుడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రాజమండ్రి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, గ్రామ అధ్యక్షుడు భోగిరెడ్డి మారుతి, సొసైటీ అధ్యక్షుడు దాట్ల గోపాలకృష్ణంరాజు (చంటిరాజు), వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, ఎంపిడిఒ పి.పద్మజ, తహశీల్దార్ దండు అశోక్‌వర్మ పాల్గొన్నారు.

**గణపవరం** : మండలంలోని ఎస్.కొండేపాడులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి ఎస్.వీరవరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపిడిఒ జ్యోతిర్మయి మాట్లాడారు.

**మొగల్తూరు** : మొగల్తూరులోని కుక్కలవారితోటలో ఉన్న మూడో సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడారు. అనంతరం ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు పట్టాలు అందించారు.

**ఉండి** : మండలంలోని పాందువ్వ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో డిసిసిబి ఛైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహ రాజు పాల్గొని మాట్లాడారు.

**పెనుగొండ**:మండలంలోని దొంగరావిపాలెంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి ఆచంట నియోజకవర్గ పరిశీలనకులు, రాజమండ్రి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆమె పౌష్టికాహార స్టాల్, ఇసిజి, వైద్య పరీక్షలను ఆమె పరిశీలించారు.

**పాలకొల్లు రూరల్** : మండలంలోని లంకలకోడేరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి పాల్గొన్నారు. గ్రామ సర్పంచి చొప్పల రజిని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోపి మాట్లాడారు.

**నరసాపురం టౌన్** : మండలంలోని సీతారాంపురం గ్రామం నార్త్ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. నరసాపురం మున్సిపల్ పరిధిలో 23, 24, 25, 26, 27 వార్డులకు సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం 25వ వార్డు వీవర్స్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.

## వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని జిన్నూరు గ్రామంలో నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. జిన్నూరులో కిలారి సాంబమూర్తి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. వంతెన నిర్మాణం చేపట్టి సుమారు పదేళ్లు అవుతున్నా ఇప్పటివరకు పూర్తవ్వలేదన్నారు. వంతెన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలకొల్లు వెళ్లి తాగునీరు కొనుక్కుని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నుంచి రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తాళాబత్తుల గాంధీ, శాఖ కార్యదర్శి కొప్పర్తి నరసింహమూర్తి దాడి గౌరమ్మ, వెల్దూటి నాగేశ్వరరావు, మారిశెట్టి సన్యాసిరావు, గుబ్బల గంగాజలం, చివటపు ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

గత పోరాటాల స్ఫూర్తితో ప్రజాసమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పిలుపునిచ్చారు. స్థానిక మీరా గ్రంథాలయ, సేవా కేంద్రంలో ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభించారు. ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నేత వలవల శ్రీరామమూర్తి ఎర్రజండా ఎగురవేశారు. అనంతరం ప్రారంభ సభలో పెద్దిరాజు మాట్లాడారు.

## 'వైసిపిది అవినీతి పాలన'

ప్రజాశక్తి - పాలకొల్లు

వైసిపిది అవినీతి పాలన అని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే ఇలా చేశారని, మరో ఛాన్స్ ఇస్తే రాజధాని లేని రాష్ట్రంగా చరిత్రలో ఏపి మిగిలిపోతుందని చెప్పారు.

## 'మహిళలను కించపరిచేలా మాట్లాడడం తగదు'

**పాలకొల్లు** :చంద్రబాబు భార్య భువనేశ్వరిని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఏకవచనంతో ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ రాజలక్ష్మి, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షులు కర్నేన రోజారమణి అన్నారు. పాలకొల్లు టిడిపి కార్యాలయంలో మంగళవారం తెలుగు మహిళలతో కలిసి వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలపై నీచంగా మాట్లాడినా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు, రోజా వంటి మహిళా మంత్రులు స్పందించకపోవడం అవివేకమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పెండ్యాల భవాని పాల్గొన్నారు.

## 'రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి'

కాళ్ల : జువ్వలపాలెంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో బాబుతో నేను ఇంటింటికి ప్రచారం కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు గుండాబత్తుల వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు నడింపల్లి విశ్వనాధరాజు, బొత్స గణేష్, దాసరి దాలినాయుడు, నేరేడిమిల్లి రాజేష్, శ్రీరాములు, బొత్స లక్ష్మీనారాయణ, దాసరి గిరిప్రసాద్, రఘు, సత్యనారాయణ, నరసింహమూర్తి, దాసరి ఏసు, కె.సుధాకర్, తుమ్మగుంట గౌతమి, బోధనపు రత్నకుమారి పాల్గొన్నారు.

**ఆచంట** :రాష్ట్రంలో వైసిపి అప్రజాస్వామిక దుర్మార్గ పాలన కొనసాగిస్తుందని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అన్నారు. చంద్రబాబు అరెస్టుపై నిరసనగా ఆచంటలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 35వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి దుర్మార్గమైన ఆలోచనలతో పరిపాలన కొనసాగిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గణపతినీడి రాంబాబు, గణేష్ పుల్లారావు, కిరణ్, ఆనందరావు, బాలాజీ, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాని, ప్రభాకరరావు, నరసింహమూర్తి, ప్రసాద్ పాల్గొన్నారు.

**మొగల్తూరు** : చంద్రబాబు అరెస్టుపై నిరసనగా మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో టిడిపి నాయకులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని, న్యాయదేవత చిత్రపటాలతో నిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిడి రాంబాబు, కొల్లాటి బాలకృష్ణ, బుల్లబ్బాయి, కోటేశ్వరరావు, పెంటయ్య, మూలస్వామి, బంధన నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, దొంగ శ్రీను పాల్గొన్నారు.

**భీమవరం రూరల్** : చంద్రబాబు అరెస్టుపై టిడిపి భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఏడో వార్డు బివి.రాజు కాలనీలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

**ఆకివీడు** : బాబుతో నేను సైతం పాదయాత్ర వేలంపేట రామాలయం నుంచి ప్రారంభమై పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మంతెన రామరాజు, పార్టీ మండల అధ్యక్షులు మొటిపల్లి ప్రసాద్, కార్యదర్శి నౌకోట్ల రామారావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బోల్ల వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గణపతి, జిల్లా యువజన అధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు.

**పాలకొల్లు** : పాలకొల్లులో 35వ రోజు మంగళవారం ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ వెలమ కులస్తులతో కలిసి రివర్స్‌గా నడిచి నిరసన తెలిపారు.

## 19 నుండి సిపిఎం జిల్లా సమావేశాలు

**ఆకివీడు** :సిపిఎం జిల్లా స్థాయి సమావేశాలు ఈ నెల 19వ తేదీ నుంచి ఆకివీడులో నిర్వహించనున్నట్లు ఆకివీడు పట్టణ కార్యదర్శి కె.తవిటి నాయుడు తెలిపారు. నెల 12వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు జరగాల్సిన సమావేశాలు వాయిదా పడి 19, 20, 21, 22 తేదీల్లో ఆకివీడులో నిర్వహించేందుకు నిర్ణయించారని తెలిపారు.

In The Court Of The Principal Junior Civil Judge :: Nidadavole
I.A.No.511/2022, O.S.No.102/2022
*Between:*
Ketanapalli Gopinadh, S/o. Late Subba Rao, Male, R/o. Main Road, Brahmana Gudem, Chagallu Mandal, E.G.Dist.
...Petitioner /Plaintiff
AND
Javvadi Ratna Kumar, S/o. Srinivasa Rao, 30 Years, Male, Business, D.No. 6-180, Rayalam, Totaboyina Vari Street, China Amiram, Bhimavaram Mandal, W.G.Dist.
...Respondent /Defendant
పై నెంబరు ఐ.ఎ.లో మరియు దావాలో ప్రతివాదికి ఎన్నిపర్యాయములు పై కోర్టు వారు జారీ చేసిన సమన్లు మరియు నోటీసులు పంపినను, ప్రతివాది Evade చేస్తున్న కారణం చేత ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి **ది.30-10-2023వ తేదీన వాయిదా అని తెలియజేయడమైనది. సదరు వాయిదాకు ప్రతివాది పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరయ్యి తన వాదనను తెలుపుకొనవలెను.** లేని ఎడల అతనిని Exparte చేసి పరోక్షమున తదుపరి గ్రంధము జరుపబడునని తెలియజేయడమైనది.
NANDIGAM SUBBA RAO
Advocate, Nidadavole. Cell: 924756 63882

దస్తావేజులు పోయినవి
నా క్లయింటు ది.16-10-2023వ తేదీన, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామం, డో.నెం. 1-54రు కాపురస్తులు తురక (లేటు) వెంకటేశ్వర్లు గారి కుమారుడు తురక అచ్చన్న, వయస్సు 44 సం॥లు, తన ఇంటికి సంబంధించిన ఆస్థి పత్రములు తీసుకొని ఏలూరులో పెదపోష్టాఫీసు సెంటరుకు జిరాక్సు కాపీలు తీసుకొనుటకు వచ్చినారు. తన ఆస్థికి సంబంధించిన (లింకు దస్తావేజు ఒరిజినల్) ఏలూరు రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టీ కాబడిన పారీఖత్తు దస్తావేజు నెం. 4187/1997రు గల ఒరిజినల్ దస్తావేజు పోయినది. మరియు నా ఒరిజినల్ ఆధార్ కార్డు పోయినది. నా క్లయింటు ఎంత వెతికిననూ సదరు దస్తావేజు దొరకలేదు. సదరు దస్తావేజపు ఎవరికి అయిననూ దొరకిన ఎడల పైన తెలిపిన నా క్లయింటు అడ్రసుకు దస్తావేజు ఇచ్చిన ఎడల తగిన పారితోషకము ఇప్పించబడును అని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
వానపల్లి అప్పారావు
ఏలూరు, 17-10-23. అడ్వకేట్, పడమర వీధి, ఏలూరు. సెల్:94403 09669
నా క్లయింటు సెల్ నెం.: 93468 56669

మహారాజశ్రీ ఏలూరు 2వ అదనపు జిల్లా కోర్టు :: ఏలూరు
ఇ.పి.నెం.1496/2018
ఇన్ ఎ.ఆర్.సి.నెం. 150/2015
*బిట్వీన్:*
మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, ఏలూరు. ...డి. హెచ్. ఆర్
మరియు
ఎస్.రామకృష్ణరాజు మరియు ఇతరులు
...జె. డి. ఆర్స్
ఇందు పై నెంబరు ఇ.పి,. గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు జె.డి.ఆర్-2 అయిన ఎస్.సుధారాణి గారి ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొనవచ్చును. వేలము **ది.08-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును.** పబ్లికేషన్ ద్వారా తెలియపర్చడమైనది.
***Schedule:*** West Godavari District, Eluru Sub District, Eluru Mandalam, Eluru Non-Municipal Area, Venkatapuram Gram Panchayat, Eluru Block No.2, R.S.No. 746/3, Out of total extent of Ac. 3.53 cents, Westren side an extent of Ac.1.21 1/4th cents after seeling Ac.0.50 cents remaining extent Ac.0.71 1/4 cents in which an extent of 600 Sq. Yards or 501.678 Sq. Mtrs Vacant site bounded by: ***East:*** Road. ***South:*** Site of Gottapu Venkata Rao and N.Chenchaiah. ***West:*** Road. ***North:*** Site of Hari Narayana and Dasari Prasad.
With all easementary rights over the schedule property for ingres or egress.
D.H.R.Value : Rs.20,00,000/-
Amin Value : Rs.30,00,000/-
(2వ అదనపు జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.N.R.GOPAL
Advocate, Eluru.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి తాడేపల్లిగూడెం వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 679/2023
ఇన్ ఓ.ఎస్.నెం.29/2022
*బిట్వీన్:*
రైతు డిపోట్ పెర్టిలైజర్స్ హోల్ సేల్ & రిటైల్ ప్రో: చిన్ని లక్ష్మీనారాయణ. ...పిటీషనరు /వాది
అండ్
1) మురళి కృష్ణ ట్రేడర్స్, ప్రో: కలగర మురళీకృష్ణ.
2) కలగర మురళీ కృష్ణ.
...రెస్పాండెంటు /ప్రతివాది
*రెస్పాండెంటు /ప్రతివాది:*
1) మురళీ కృష్ణ ట్రేడర్స్, డో.నెం.1/49, మెయిన్ రోడ్, లింగపాలెం మండలం, ములగలంపాడు - 534462, ప॥గో॥జిల్లా /ఏలూరు జిల్లా, ఆం॥ప్ర॥.
2) కలగర మురళీ కృష్ణ, తండ్రి: భాస్కరరావు, లింగపాలెం మండలం, ములగలంపాడు - 534462, ప॥గో॥జిల్లా /ఏలూరు జిల్లా, ఆం॥ప్ర॥.
పై నెంబరు గ్రంధమునందు మీకు అనేక పర్యాయములు నోటీసు పంపియున్ననూ సదరు నోటీసును ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంమీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు పై గ్రంధములో సదరుపై గ్రంధములో ది.02-11-2023 వాయిదా తేదీఅయి ఉన్నది. కావున సదరు వాయిదాకు మీరు గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట **ది.02-11-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు.** లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
మేడిది చిన్న కృష్ణమాచార్యులు
న్యాయవాది, తాడేపల్లిగూడెం.
సెల్: 70360 76151

CHANGE OF NAME
I VAKAPALLI PRABHU DASU S/O VAKAPALLI APPALA SWAMI (LATE) D.NO 20-90, PITHANI VARI STREET, MOGALTURU, MOGALTURU (M), W.G.DT.AP, I HAVE CHANGED MY NAME FROM VAKPALLI PIRBHU DASU (OLD NAME) TO VAKAPALLI PRABHU DASU (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME VAKAPALLI PRABHU DASU.

CHANGE OF NAME
I PUCHAKAYALA NARENDRABABU S/O PUCHAKAYALA DAVEEDU RAJU DOOR NO. 3-32. BALLIPADU GARUVU. PALAKOL MANDALAM., W.G.DT.AP, I HAVE CHANGED MY NAME FROM PUTCHAKAYALA NARENDRABABU (OLD NAME) TO PUCHAKAYALA NARENDRABABU (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME PUCHAKAYALA NARENDRABABU

పార్టీషన్ డీడ్ మిస్సింగ్
అయా, నేను ఇరగవరపు సిద్దార్థ, ఇంటి నెంబరు బి-601, ఫేస్-2, వనస్థలిపురం, హైదరాబాద్ తెలియజేయునది ఏమనగా నాకు సంబంధించిన పార్టీషన్ డీడ్ డాక్యుమెంటు నెం. 1787/2004, 9/10 సర్వే నెంబరు , సజ్జాపురం, తణుకుకు చెందిన డాక్యుమెంటు డి.ఓ.సి.ఫ్యాక్టరీ నుండి ఇల్లింద్రపర్రుకు వస్తుండగా ది.18-08-2023 నాడు ఇరగవరంలో మిస్ అయినది. ఇందునిమిత్తం ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రసుకు తెలియజేయగలరు.
సిద్ధార్థ ఇరగవరపు
బి-601, ఫేస్-2, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ - 500070
సెల్: 89198 03123
పి.సురేష్
అడ్వకేట్, తణుకు, ప॥గో॥జిల్లా.
సెల్: 99129 31046

MUNICIPAL CORPORATION, ELURU
e-PROCUREMENT TENDER NOTICE No. 241-247/ General & UPHC /2023-24, Dated: 17-10-2023
The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Construction of CC Roads, BT Road, Construction of Shop Rooms and Automatic Waste Processing Plant in Municipal Corporation, Eluru"** Total No of works is 7 with an amount of **Rs.51.70 Lakhs.**
Tender schedules are available on e-procurement market place from 19-10-2023. Last date of receipt of tenders is 25-10-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)
Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru